


RNI NO.TELTEL/2023/87655

# దీక్ష ప్రభ

06-04-2026
సోమవారం, హైదరాబాద్

తెలుగు దినపత్రిక

సంపుటి: 04 । సంచిక: 04
పేజీలు: 04 । వెల: 5/-
ఎడిటర్: రాథోడ్ వినోద్ కుమార్

FOLLOW:
https://epaper.deekshaprabhadaily.com


# న్యాయం కోసం మహా ప్రాంగణం




## తెలంగాణకు చారిత్రాత్మక రోజు

- న్యాయవ్యవస్థకు అత్యున్నత గౌరవం
- హైకోర్టు జోన్2కు శంకుస్థాపన చేయడం ఆనందంగా ఉంది
- ఆధునిక సదుపాయాలతో అతిపెద్ద కోర్టు నిర్మాణం
- డిసెంబర్ 2027 నాటికి పూర్తి చేయడమే లక్ష్యం
- ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి

2

## క్రీడల్లో తెలంగాణను దేశానికే ఆదర్శంగా నిలుపుతాం

జాతీయ స్థాయిలో పోలీసులకు క్రీడా పోటీలు నిర్వహించడం చాలా సంతో షకరమని తెలంగాణ సీఎం రేవంత్‌రెడ్డి పేర్కొన్నారు. హైదరాబాద్‌లోని గచ్చి బౌలి స్టేడియంలో నిర్వహించిన ఆల్ ఇండియా పోలీసు ఫుట్‌బాల్ ఛాంపి యన్‌షిప్-2026 ముగింపు వేడుకల్లో ఆయన ఉత్సాహంగా పాల్గొన్నారు. దే శవ్యాప్తంగా ఉన్న 34 పోలీసు విభాగాలు ఇందులో పాల్గొనడం గర్వకారణమని తెలిపారు. ఈ టోర్నీకి బీఎన్ మల్లిక్ పేరు పెట్టడం చాలా గొప్ప నిర్ణయమని కొనియాడారు. పోలీసు గుఢాచారిగా బీఎన్ మల్లిక్ దేశానికి ఎనలేని సేవలు అందించారని తెలిపారు.



2



2

## పొంగులేటి భూ దందా

- నాదర్‌గుల్‌లో రూ.7వేల కోట్ల భూ కబ్జాకు యత్నం
- 373 ఎకరాల భారీ భూ కుంభకోణానికి స్కెచ్
- న్యాయస్థానం తీర్పును పట్టించుకోని కబ్జాదారులు
- కుంభకోణం వెనుక మంత్రి పొంగులేటి కుటుంబ సభ్యులు
- భూ కబ్జాదారుల సంస్థల్లో వ్యాపార భాగస్వాములుగా పొంగులేటి కుటుంబీకులు
- పేద రైతులపై గుండాల దాడులు.. బెదిరింపులు
- మాజీమంత్రి హరీష్‌రావు సంచలన ఆరోపణలు

## పార్టీ మారే ప్రసక్తే లేదు

- బీఆర్ఎస్‌లోకి వెళ్తున్నాడన్న ప్రచారం అబద్ధం
- మల్కాజిగిరి ఎంపీ ఈటల రాజేందర్



2

## ఆ ఐదు గ్రామాలను తెలంగాణలో కలపండి



2



## కేరళంలో భూభారతి అమలు చేస్తాం

- తెలంగాణలో ఆరు గ్యారెంటీలను పారదర్శకంగా, సమర్ధవంతంగా చేస్తున్నాం
- కేరళంలోకూడా యూడిఎఫ్ ప్రభుత్వం ఏర్పడితే ఐదు గ్యారెంటీలను అమలు చేస్తాం
- పది సంవత్సరాలుగా కొనసాగుతున్న ఎల్‌డిఎఫ్ పాలన ప్రజలను నిరాశపరిచింది
- కేరళం ప్రజలు ఈసారి స్పష్టమైన మార్పు కోరుకుంటున్నారు : మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి

**తెలంగాణ బ్యూరో, దీక్షప్రభ:** కేరళంలో యూడిఎఫ్ ప్రభుత్వం అధికారంలోకి వస్తే, తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాల మాదిరిగానే ప్రజలకు ఇచ్చే ప్రతి హామీని కచ్చితంగా అమలు చేస్తామని తెలంగాణ రాష్ట్ర రెవెన్యూ, శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి స్పష్టం చేశారు. మావేలిక్కర

మిగతా2లో...



## ప్రైవేట్ కంటే అద్భుత సేవలు

- వైద్య, ఆరోగ్య శాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ

2

## సింగరేణిని కాపాడుకునేందుకు.. మరో ఉద్యమానికి సిద్ధం

### ప్రకృతి మనకు బొగ్గు వరంగా ఇచ్చింది

- దీన్ని ప్రజలకు మేలు చేసే విధంగా వాడేలా ప్రభుత్వం ఉండాలి
- ఉమ్మడి రాష్ట్రంలో ఉన్న ఇబ్బందికర పరిస్థితులు ఇప్పుడు అలాగే ఉన్నాయి
- సింగరేణిలో నుంచి బొగ్గు తీసేందుకు కార్మికులు ప్రాణాలను ఫణంగా పెడుతున్నారు
- ఈ విషయం ఏమాత్రం తెలియని ప్రభుత్వం ఇప్పుడు అధికారంలో ఉంది
- సింగరేణి తో పెట్టుకున్న ఏ నాయకుడు కూడా బాగుపడలేదు
- సింగరేణిలో జరుగుతున్న కుంభకోణాలు యువ కార్మికులకు కూడా తెలియాలి
- చెమట చిందించి లాభాలు తెస్తున్న కార్మికులకు లాభాల్లో వాటా ఇస్తే అభ్యంతరం ఏంటీ?
- స్వయంప్రతిపత్తి కలిగిన సింగరేణికి...ప్రభుత్వం పెట్టే రూల్స్ అప్లయ్ కావు
- తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత



**తెలంగాణ బ్యూరో , దీక్షప్రభ:** సింగరేణిని కాపాడుకునేందుకు మరో ఉద్యమానికి సిద్ధమని తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత స్పష్టం చేశారు. డిపెండెంట్ కార్మికుల నియామకాలపై విజిలెన్స్, ఏసీబీ విచారణ చేస్తామని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క అనడం విడ్డూరంగా ఉందని మండిపడ్డారు. కార్మికుల నియామకాలపై కాదు మీ ప్రభుత్వ అవినీతిపై విచారణకు సిద్ధమా? అని సవాల్ విసిరారు. ఆదివారం బంజారాహిల్స్ లోని జాగృతి కార్యాలయంలో సేవ్ సింగరేణి రౌండ్ టేబుల్ సమావేశానికి ఆమె ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. ఏ దేశంలోనైనా, ఏ రాష్ట్రం లోనైనా సహజ వనరులను అక్కడి ప్రజ లకు ఉపయోగపడే విధంగా వాడేందుకు ప్రయత్నం చేస్తారు. ప్రకృతి మనకు బొగ్గు వరంగా ఇచ్చింది. దీన్ని ప్రజలకు మేలు చేసే విధంగా వాడేలా ప్రభుత్వం ఉండాలి. కానీ ఉమ్మడి రాష్ట్రంలో ఉన్నప్పుడు ఎలాంటి ఇబ్బందికర పరిస్థితులు ఉండేవో...ఇప్పుడు

మిగతా2లో...



2

## జడ్జీలకే రక్షణ కల్పించలేక పోయారు

- ప్రభుత్వం 'మహా జంగల్‌రాజ్'గా మారింది
- ఏ రాజ్యాంగ వ్యవస్థ ప్రాముఖ్యతను టీఎంసీ ప్రభుత్వం గుర్తించదు
- ఈ ప్రభుత్వ పాలనలో ప్రజాస్వామ్యం దాడికి గురవుతోంది
- శాంతిభద్రతలకు విఘాతం కలిగించాలని ఈ రాష్ట్ర ప్రభుత్వం కంకణం కట్టుకుంది
- బెంగాల్ ప్రభుత్వంపై ప్రధాని మోడీ విమర్శలు

# క్రీడల్లో తెలంగాణను దేశానికే ఆదర్శంగా నిలుపుతాం




**తెలంగాణబ్యూరో, దీక్షప్రభ:** దేశంలోని యువత క్రీడా మైదానాలను ఎందుకు వదిలేసిందన్న అంశంపై ప్రతి ఒక్కరూ ఆలోచించాల్సిన అవసరం ఉందని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అభిప్రాయపడ్డారు. యువతను సరైన మార్గంలో పెట్టకపోతే దేశం ప్రమాదకర పరిస్థితులకు నెట్టివేయబడుతుందని ఆందోళన వ్యక్తం చేశారు. హైదరాబాద్ గచ్చిబౌలి స్టేడియంలో తెలంగాణ పోలీసు శాఖ ఆధ్వర్యంలో జరుగుతున్న 74వ బోలానాథ్ ముల్లిక్ స్మారక ఆల్ ఇండియా పోలీస్ ఫుట్ బాల్ చాంపియన్‌షిప్ 2026 ముగింపు కార్యక్రమంలో ముఖ్యమంత్రి పాల్గొన్నారు. ఈ సందర్భంగా దేశం నలుమూలల నుంచి వివిధ విభాగాలకు చెందిన పోలీసు క్రీడాకారులను ఉద్దేశించి ముఖ్యమంత్రి ప్రసంగించారు. "యువత నెమ్మదిగా క్రీడలకు దూరమవుతున్నారు. క్రీడా మైదానాలను వదిలిపెట్టి యువత తప్పు చేస్తున్నారు. దేశం కోసం ఏమైనా చేయడానికి మనందరం సిద్ధంగా ఉండాలి. యువత సరైన దశలో వెళ్లకపోతే భవిష్యత్తు ప్రమాదకరంగా మారుతుంది అని హెచ్చరించారు. క్రీడాకారులను ప్రోత్సహించడానికి తెలంగాణ ప్రభుత్వం అన్ని విధాలుగా సిద్ధంగా ఉంది. క్రీడాకారులను తయారు చేసి దేశ ప్రతిష్టను నిలబెట్టాలి. యువతను క్రీడల్లో ప్రోత్సహించండి అని పిలుపునిచ్చారు. భారత్ ఫుట్ బాల్ చరిత్రలో హైదరాబాద్ నగరానికి విశేష పేరు ప్రఖ్యాతులున్నాయి. 1950 60 దశకంలో నర్సరీ ఆఫ్ ఇండియన్ ఫుట్ బాల్‌గా హైదరాబాద్ పేరు గడించింది. దేశంలోనే ఫుట్ బాల్‌ను అంతగా ఆదరించింది. 1956 ఒలంపిక్స్‌లో ఆడిన ఫుట్ బాల్ జట్టులో ఏడుగురు క్రీడాకారులు హైదరాబాద్‌కు చెందిన వారే. ఆ క్రమంలో ఆల్ ఇండియా పోలీస్ ఫుట్ బాల్ చాంపియన్ షిప్ హైదరాబాద్‌లో నిర్వహించడం గర్వంగా ఉంది. ఈ క్రీడల నిర్వహణ ద్వారా తెలంగాణ రాష్ట్రానికి మంచి పేరు తెచ్చిన పోలీసు విభాగానికి మనస్ఫూర్తిగా అభినందనలు. దేశం నలుమూలల నుంచి ఈ క్రీడల్లో పాల్గొని అద్భుతమైన నైపుణ్యం ప్రదర్శించిన టీమ్‌లకు తెలంగాణ ముఖ్యమంత్రిగా అందరికీ అభినందనలు. 140 కోట్ల జనాభా కలిగిన భారత్ ఒలింపిక్స్‌లో కనీసం ఒక్క గోల్డ్ మెడల్ కూడా సాధించలేకపోవడం గురించి ప్రతి ఒక్కరూ ఆలోచించాలి. గతంలో ఇదే గచ్చీబౌలీలో ఎన్నో క్రీడలు నిర్వహించాం. గడిచిన కొన్నేళ్లుగా పట్టించుకోలేదు. అంతర్జాతీయ స్థాయిలో క్రీడల్లో మనవాళ్లు ఓడిపోగానే కొద్దిరోజులు చర్చించి ఆ తర్వాత విస్మరిస్తున్నారు. యువత మాదక ద్రవ్యాల వలలో పడి నిర్వీర్యమైపోతోంది. వీరుల భూమి, ఎంతోమంది త్యాగధనులకు కేంద్రమైన పంజాబ్‌లో ఈరోజు మాదకద్రవ్యాల గురించి వినిపిస్తోంది. అందుకే ఆలోచించి తెలంగాణ ప్రభుత్వం ఒక అడుగు ముందుకేసింది. ఎంతో మంది నిష్ణాతులతో కలిసి రాష్ట్రంలో యంగ్ ఇండియా స్పోర్ట్స్ యూనివర్సిటీ నెలకొల్పాం. క్రీడల్లో రాణించిన వారికి అన్ని విధాలుగా ప్రోత్సహించడానికి మా ప్రభుత్వం సిద్ధంగా ఉంటుంది. సైబర్ క్రైమ్, మాదక ద్రవ్యాలతో సమాజంలో సరికొత్త సవాళ్లు ఎదురవుతున్నాయి. పోలీసు విభాగాలకు చెందిన క్రీడాకారులు మైదానాల్లో ఎలాగైతే ప్రతిభను, స్ఫూర్తిని కనబరిచారో సైబర్ క్రైమ్, మాదక ద్రవ్యాల నియంత్రణలో కూడా ప్రతిభను కనబరచాలి.. అని ముఖ్యమంత్రి నొక్కి చెప్పారు. మార్చి 25 నుంచి ఏప్రిల్ 5 వరకు జాతీయ స్థాయిలో నిర్వహించిన ఈ చాంపియన్ షిప్, ముగింపు కార్యక్రమంలో మంత్రి వాకిటి శ్రీహరి, డీజీపీ శివధర్ రెడ్డి, తెలంగాణ స్పోర్ట్స్ అకాడమీ చైర్మన్ శివసేనా రెడ్డి, సీఐడీ డీజీ శిఖా గోయల్, ఆల్ ఇండియా పోలీస్ స్పోర్ట్స్ కంట్రోల్ బోర్డు డైరెక్టర్, ఇంటెలిజెన్స్ బ్యూరో స్పెషల్ డైరెక్టర్ స్వప్న తివారీ, తెలంగాణ పోలీస్ అకాడమీ డైరెక్టర్ అభిలాష బిస్త్, సైబరాబాద్ సీపీ రమేష్ రెడ్డితో పాటు ఇతర ఉన్నతాధికారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి స్వయంగా మైదానంలో మ్యాచ్ ఆడి క్రీడాకారులను ఉత్సాహపరిచారు. ఈ చాంపియన్‌షిప్‌లో ప్రతిభ కనబరిచిన టీమ్‌లకు ట్రోఫీలను అందించారు.

# సింగరేణిని కాపాడుకునేందుకు మరో ఉద్యమానికి సిద్ధం

(మొదటి పేజీ తరువాయి)

అలాగే పరిస్థితులు ఉన్నాయని ఆరోపించారు. అప్పుడు మన తెలంగాణ వాళ్లు దుబాయి, బొంబాయి, బొగ్గుబాయి అంటూ వెళ్లేవారు. మనకు తినటానికి తిండి లేని సమయంలో కార్మికులకు తిండి పెట్టిన సింగరేణిని మనం సిరులవేణి అని తలుచుకుంటాం. కానీ ఇప్పుడున్న ప్రభుత్వానికి సింగరేణితో ఎలాంటి భావోద్వేగం లేదు. అందుకే కార్మికుల సమస్యలు వారికి తెలియటం లేదన్నారు. సింగరేణిలో నుంచి బొగ్గు తీసేందుకు కార్మికులు ప్రాణాలను ఫణంగా పెడుతున్నారని అక్కడి గాలి పీల్చుకుంటే ఊపిరితిత్తుల్లోకి వెళ్లి బ్లాక్ అవుతుంది. కాళ్లు వంకర అయ్యే పరిస్థితి ఉంటుంది. కాలే కడుపుతో పోయి కాలే బొగ్గు తీసుకొచ్చే వాళ్లు మన కార్మికులు. కానీ ఈ విషయం ఏమాత్రం తెలియని ప్రభుత్వం ఇప్పుడు అధికారంలో ఉండటంతో వారికి మన కష్టాలు తెలియటం లేదన్నారు. తెలంగాణ సాధించుకున్న తర్వాత మనం కొంతమందికి డిపెండెంట్ ఉద్యోగాలు ఇచ్చుకున్నాం. ఉమ్మడి రాష్ట్రంలో ఎంతో నష్టపోయాం. అందుకే కొన్ని సడలింపులు ఇచ్చుకొని 20 వేల మందికి ఉద్యోగాలు ఇచ్చుకున్నాం. దీంతో ఒక 20 వేల మంది భద్రతతో బతుకుతున్నారు. ఇప్పుడు వాళ్ల మీద ఈ కాంగ్రెస్ ప్రభుత్వం కన్ను పడిందని ఆరోపోంచారు. ఈ ఉద్యోగాలు ఎలా ఇచ్చారన్న దానిపై ఎంక్వైయిరీ వేస్తారంట? వాళ్లకు ఉద్యోగాలు ఎందుకు ఇచ్చామన్న కారణం డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క తెలుసుకోవటం లేదు. ఆనాటి గవర్నమెంట్ పాలసీ అది. దానిపై ఎలా ఎంక్వైరీ చేస్తారు? సింగరేణి తో పెట్టుకున్న ఏ నాయకుడు కూడా బాగుపడలేదని సింగరేణి కార్మికులతో పెట్టుకోవద్దని భట్టిని నేను హెచ్చరిస్తున్నానన్నారు. ఓబీ కాంట్రాక్టులు, డీజిల్ కుంభకోణాలు, కరెప్ట్ నాయకులు, అధికారుల మీద ముందు ఎంక్వైయిరీ వేయండి. కష్టపడి చెమటోడ్చే కార్మికుల మీద ఎంక్వైయిరీ లు వేయటం ఏంటీ? సింగరేణి బొగ్గు మింగి అవినీతికి పాల్పడిన వాళ్ల మీద విచారణ జరపాలన్నారు. భట్టి మీద నాకు కొంచెం గౌరవం ఉండేది. కానీ సింగరేణి కార్మికుల మీద మొన్న అసెంబ్లీలో ఆయన మాట్లాడిన మాటలు విన్నాక చాలా బాధ అనిపించిందన్నారు. కార్మికుల గురించి భట్టి మాట్లాడిన అంశాలను తీవ్రంగా వ్యతిరేకిస్తున్నానని కార్మికుల మీద ఎంక్వైయిరీ వేస్తామంటే ఎట్టి పరిస్థితుల్లో ఊరుకునేది లేదని హెచ్చరించారు. డీజిల్ కుంభకోణం ద్వారా 250 కోట్లు, నిబంధనల ఉల్లంఘన కారణంగా 74 కోట్లు, లీకేజీ ల కారణంగా 24 కోట్లు, అదనపు వసూళ్లు చేయలేక 1078 కోట్లు సంస్థకు నష్టం చేశారని ఆరోపించారు. ఈ విషయాన్ని కాగ్ చెబుతోందని దీని మీద ముందు ఎంక్వైయిరీ వేయాలన్నారు. మీ చేతగానితనంతో సింగరేణికి నష్టం చేస్తున్నారని ఆరోపించారు.

**కిషన్ రెడ్డి వెళ్లి మాట్లాడగానే మారుతుంది,,**

కిషన్ రెడ్డి వెళ్లి మాట్లాడగానే సంస్థలో బొగ్గు ప్రొడక్షన్ మారుతుంది. చెమట చిందించి లాభాలు తెస్తున్న కార్మికులకు లాభాల్లో వాటా ఇస్తే అభ్యంతరం ఏంటీ? స్వయంప్రతిపత్తి కలిగిన సింగరేణికి...ప్రభుత్వం పెట్టే రూల్స్ అప్లయ్ కావు. బొగ్గు, కరెంట్ బకాయిలు కలిపి సింగరేణికి ఈ ప్రభుత్వం 47 వేల కోట్లు చెల్లించాల్సి ఉంది. వాటిని చెల్లించకపోవటంతో కార్మికుల సేఫ్టీకి, వారి జీతాలకు కూడా ఇబ్బందులు తలెత్తుతున్నాయన్నారు. ఇలాంటి పరిస్థితుల్లో రాజస్థాన్ తో సోలార్ ఒప్పందం, అదే విధంగా చిన్న కంపెనీతో లిథియం రిఫైనరీ అంటూ ఒప్పందం కుదుర్చుకున్నారు. సింగరేణిలో జరుగుతున్న కుంభకోణాలు యువ కార్మికులకు కూడా తెలియాలి. లిథియం రిఫైనరీ కోసం అల్ట్ మిన్ అనే చిన్న సంస్థతో సింగరేణి 2250కోట్ల ఒప్పందం చేసుకుంది. ఈ సంస్థను 2023 లో ఏర్పాటు చేశారు. ఆ సంస్థ మొత్తం ఆదాయం రూ. 27 లక్షలు మాత్రమే. అలాంటి చిన్న కంపెనీతో సింగరేణి 2250 కోట్ల ఒప్పందం ఎలా చేసుకుంటుంది? అని నిలదీశారు. సింగరేణి విషయంలో సిన్సియార్ ఉంటే ముందు ఈ ఒప్పందాల విషయం చెప్పండి? అల్ట్ మిన్ కంపెనీ విషయంలో బ్యాంక్ గ్యారంటీలు ఎవరివీ? సింగరేణి వాటా ఎంత? ఆ సంస్థను ఎందుకు పార్ట్ నర్‌గా చేశారు? ప్రపంచ వ్యాప్తంగా లిథియం రిఫైనరీలు పెట్టిన పెద్ద సంస్థలే నష్టాల్లో ఉన్నాయి. అలాంటి ఊరు, పేరు లేని సంస్థతో ఈ ఒప్పందం ఎందుకు చేసుకున్నారన్నారు. రాజస్థాన్‌తో 11 వేల కోట్ల ఒప్పందంలో సింగరేణి వాటా 72 వేల కోట్లు అంటున్నారు. ఒక మెగావాట్ ఉత్పత్తికి అయ్యే దాని కన్నా మూడు రెట్లు ఎక్కువ ఖర్చు చేస్తున్నారు. అవుట్ రైట్ గా ఈ ఒప్పందంలో అవినీతి జరిగింది. దీనిపై మేము లెటర్ రాస్తాం. ఈ ప్రాజెక్ట్ వెనుక ఉన్న వారి పేర్లు, అవినీతి బయట పెట్టాలన్నారు. మెడికల్ బోర్డును పాత పద్ధతిలో నిర్వహించాలని గతంలో మెడికల్ బోర్డు పెట్టి మళ్లీ నిర్వహించటం లేదున్నారు.

**జాగృతి మద్దతు..**

విజిలెన్స్ కేసుల విచారణను పూర్తి చేయాలి. ఇన్ కం ట్యాక్స్ సింగరేణి కార్మికులు ఉద్యోగులకు ఉండొద్దు. దీనిపై నేను పార్లమెంట్ లో 2015 లోనే మాట్లాడాను. ఇన్ కం ట్యాక్స్ మినహాయింపులు ఇస్తే 12 వేల నుంచి 80 వేల వరకు ఉద్యోగులకు, కార్మికులకు మేలు జరుగుతుంది. ఇది లైఫ్ రిస్క్ సెక్టార్ కావటంతోనే ఇన్ కం ట్యాక్స్ మినహాయింపు అడుగుతున్నాం. వైద్య పరీక్షల్లో పాసైన 350 మంది అభ్యర్థులకు పోస్టులు ఇవ్వాలి. ఖాళీగా ఉన్న క్లర్క్ పోస్టులను నింపాలన్నారు. సంస్థకు ప్రభుత్వం ఇవ్వాల్సిన బకాయిలు వెంటనే చెల్లించాలని అలియాస్ పేర్ల విషయంలో గతంలో ఉన్న విధంగానే నిబంధనలు ఉండాలన్నారు. హెల్త్ విషయంలో నిమ్స్ రేట్లను కాకుండా కేంద్రానికి సంబంధించి సీజీహెచ్ఎంఎస్ రేట్లు అప్లయ్ చేయాలని సింగరేణి విముక్తి కోసం అవసరమైతే మరో తెలంగాణ ఉద్యమం మాదిరి ఉద్యమం చేస్తామన్నారు. హెచ్ఎంఎస్ చేసే ఉద్యమానికి జాగృతి తరపున పూర్తి మద్దతు తెలుపుతున్నామన్నారు.

# జడ్జీలకే రక్షణ కల్పించలేకపోయారు

**నేషనల్ బ్యూరో:** పశ్చిమ బెంగాల్‌లో ఇటీవల న్యాయాధికారులను ఘెరావ్ చేసిన ఘటనపై ప్రధాని మోదీ తీవ్ర ఆందోళన వ్యక్తం చేశారు. అధికార తృణమూల్ కాంగ్రెస్‌పై మండిపడిన ఆయన.. ప్రభుత్వం 'మహా జంగిల్‌రాజ్'గా మారిందన్నారు. కూచ్ బెహార్‌లో నిర్వహించిన ఎన్నికల ప్రచార ర్యాలీలో పాల్గొన్న ఆయన.. రాష్ట్రంలో శాంతిభద్రతలు గాడితప్పాయని ఆరోపించారు. రాష్ట్ర ప్రభుత్వం జడ్జీలకే రక్షణ కల్పించలేకపోయిందని.. ఇక సాధారణ ప్రజలకు ఎలా రక్షణ కల్పిస్తుందని విమర్శించారు. "మాల్డాలో జరిగిన ఘటన తృణమూల్ కాంగ్రెస్ మహా జంగిల్ రాజ్‌ను ప్రతిబింబిస్తోంది. ఏ రాజ్యాంగ వ్యవస్థ ప్రాముఖ్యతను టీఎంసీ ప్రభుత్వం గుర్తించదు. ఈ ప్రభుత్వ పాలనలో ప్రజాస్వామ్యం దాడికి గురవుతోంది. ఇక్కడ పరిస్థితి ఎలా ఉందంటే.. చివరకు సుప్రీం కోర్టు జోక్యం చేసుకోవాల్సి వచ్చింది. శాంతిభద్రతలకు విఘాతం కలిగించాలని ఈ రాష్ట్ర ప్రభుత్వం కంకణం కట్టుకుంది" అని ప్రధాని మోదీ దుయ్యబట్టారు. ఇలాంటి ప్రభుత్వం బెంగాల్ నుంచి తొలగించాలన్నారు. మాల్డాలో ఇటీవల ఓటరు జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ (SIR)లో పాల్గొన్న ఏడుగురు జడ్జిలను.. జాబితాలో పేర్లు గల్లంతైన కొందరు స్థానికులు ఘెరావ్ చేశారు. ఈ సంఘటనకు సంబంధించి ఎంఐఎం పార్టీకి చెందిన ఒక వ్యక్తిని బెంగాల్ పోలీసులు అరెస్టు చేశారు. మరోవైపు ఇదే ఘటనపై జాతీయ దర్యాప్తు సంస్థ (NIA) కూడా విచారణ చేపడుతోంది.

# న్యాయం కోసం మహా ప్రాంగణం

**తెలంగాణ బ్యూరో, దీక్షప్రభ:** న్యాయం కోసం నిర్మించే ప్రాంగణం అన్ని మతాల ప్రజలకు పవిత్ర స్థలం లాంటిదని : ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పేర్కొన్నారు. రాష్ట్ర హైకోర్టు జోన్2 శంకుస్థాపన కార్యక్రమంలో పాల్గొన్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఈసందర్భంగా మాట్లాడారు. ఇది తన ప్రభుత్వానికి జీవితంలో ఒకసారి వచ్చే గొప్ప అవకాశం అని తెలిపారు. ఈ రోజు ప్రత్యేకమైన రోజు అని, భారతదేశంలోని అగ్రశ్రేణి న్యాయ మేధావులతో కలిసి ఉండటం గౌరవంగా ఉందని అన్నారు. దేవాలయం, మసీదు, చర్చి, గురుద్వారా నిర్మించడం గొప్పదే కానీ, కోర్టు నిర్మించడం సమాజానికి మరింత గొప్ప సేవ అని చెప్పారు. న్యాయం కోసం ఒక వేదికను నిర్మించడం ప్రజాస్వామ్యానికి బలమైన పునాది వేయడమేనని స్పష్టం చేశారు. మన ప్రజాస్వామ్యంలో శాసన, కార్యనిర్వాహక, న్యాయ వ్యవస్థలు పరస్పర గౌరవంతో పనిచేయాలని తెలిపారు. సాధారణ పౌరుడికి కోర్టు చివరి ఆశ్రయం అని అన్నారు. అందుకే తెలంగాణకు కొత్త హైకోర్టు నిర్మాణం ప్రారంభించడం ఎంతో కీలకమని పేర్కొన్నారు. ఈ భవనం కేవలం నిర్మాణం కాదని, ప్రజాస్వామ్య విలువలకు ప్రతిబింబమని చెప్పారు. పేదలు, బలహీన వర్గాలు, అణగారిన ప్రజలు తమ వేదనను వినిపించుకునే వేదికగా ఇది నిలుస్తుందని తెలిపారు. రాబోయే వందేళ్ల పాటు ఈ న్యాయ మందిరం సమాజానికి సేవ చేస్తుందని అన్నారు.

**100 ఎకరాలకు పైగా కేటాయించాం**

రాజేంద్రనగర్‌లో 100 ఎకరాలకు పైగా భూమిని ఈ ప్రాజెక్టుకు కేటాయించామని చెప్పారు. ఇప్పటికే జోన్1లో పనులు వేగంగా సాగుతున్నాయని, ఈ రోజు జోన్2లో నివాస భవనాలకు శంకుస్థాపన చేస్తున్నామని వెల్లడించారు. డిసెంబర్ 2027 నాటికి ఈ ప్రాజెక్టును పూర్తి చేయాలని లక్ష్యంగా పెట్టుకున్నట్లు తెలిపారు. రాష్ట్రవ్యాప్తంగా 49 కోర్టుల నిర్మాణం, అనేక నివాస సముదాయాల అభివృద్ధి పనులు కొనసాగుతున్నాయని పేర్కొన్నారు. న్యాయవ్యవస్థకు అత్యుత్తమ సౌకర్యాలు కల్పించడం కార్యనిర్వాహక విభాగం బాధ్యతగా భావిస్తున్నామని స్పష్టం చేశారు. అన్ని వ్యవస్థలు పరస్పర సహకారంతో పనిచేయాలని, విభేదాలను నివారించాలని ముఖ్యమంత్రి పిలుపునిచ్చారు. తీర్పులకు మాత్రమే కాకుండా, న్యాయవ్యవస్థ అభిప్రాయాలకు కూడా గౌరవం ఇవ్వాలని తెలిపారు. ఈ రోజు హైదరాబాద్‌కు సుదినమని పేర్కొన్న ముఖ్యమంత్రి, వచ్చే శతాబ్దానికి ఒక అద్భుతమైన న్యాయ భవనాన్ని నిర్మించడానికి తొలి అడుగు పడిందన్నారు. 'న్యాయం' అనే స్ఫూర్తితో ఈ కార్యక్రమాన్ని జరుపుకుందామని ఆయన అన్నారు.

# పార్టీ మారే ప్రసక్తే లేదు

- మల్కాజిగిరి ఎంపీ ఈటల రాజేందర్

**కరీంనగర్ , దీక్షప్రభ:** పార్టీలు మారడం బట్టలు మార్చుకున్నంత సులభం కాదని, తాను ఎట్టి పరిస్థితుల్లోనూ పార్టీ మారే ఆలోచనలో లేనని మల్కాజిగిరి ఎంపీ ఈటల రాజేందర్ స్పష్టం చేశారు. ఇటీవల తనపై బీఆర్ఎస్‌లోకి తిరిగి వెళ్తున్నాడన్న ప్రచారం కావాలనే చేస్తున్న దుష్ప్రచారమని ఈటల రాజేందర్ పేర్కొన్నారు. కరీంనగర్‌లో పోస్టర్లు పెట్టి తప్పుడు ప్రచారం చేయడం బాధ కలిగించిందని తెలిపారు. తాను ఎలాంటి తప్పు చేయకపోయినా గతంలో బీఆర్ఎస్ పార్టీ నుంచి అవమానకరంగా బయటకు పంపించారని గుర్తుచేశారు. రాత్రికి రాత్రే బర్తరఫ్ చేసి వ్యక్తిగతంగా ఇబ్బందులకు గురి చేసిన పరిస్థితులను మరువలేనని అన్నారు. అలాంటి పరిస్థితుల్లో మళ్లీ అదే పార్టీలో చేరతానన్న ప్రచారం అసత్యమని స్పష్టం చేశారు. తన రాజకీయ ప్రస్థానాన్ని దెబ్బతీయాలనే ఉద్దేశంతో కొందరు కావాలనే తప్పుడు ప్రచారం చేస్తున్నారని ఈటల రాజేందర్ ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇలాంటి పిచ్చి ప్రయత్నాలకు వెంటనే స్వస్తి పలకాలని హెచ్చరించారు. ప్రజలు అసత్య ప్రచారాలను నమ్మవద్దని, తాను ప్రస్తుతం ఉన్న రాజకీయ మార్గంలోనే ముందుకు సాగుతానని స్పష్టం చేశారు. వ్యక్తిత్వాన్ని కించపరిచే ప్రచారాలపై అప్రమత్తంగా ఉండాలని సూచించారు.

# దిశా లా ఫర్మ్ ఆధ్వర్యంలో పంజాగుట్టలో రక్తదాన శిబిరం విజయవంతం



**హైదరాబాద్, దీక్షప్రభ:** పంజాగుట్టలోని దిశా లా ఫర్మ్, సంస్థ వ్యవస్థాపకుడు నాగేశ్వర్ రావు పూజారి జన్మదిన సందర్భంగా, ఏప్రిల్ 5, 2026న రక్తదాన శిబిరాన్ని విజయవంతంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి న్యాయవాదులు, సిబ్బంది, స్నేహితులు, స్థానిక ప్రజలు ఉత్సాహంగా పాల్గొని రక్తదానం చేసి ప్రాణాలను కాపాడే మహోన్నత కార్యానికి మద్దతు తెలిపారు. ఉదయం 10:30 నుంచి మధ్యాహ్నం 12:00 గంటల వరకు సంస్థ ప్రాంగణంలో నిర్వహించారు. అర్హత కలిగిన వైద్య నిపుణుల పర్యవేక్షణలో కార్యక్రమం సాగింది. సీనియర్ రెసిడెంట్ డా. పుష్పజ ఆధ్వర్యంలో, NIMS బ్లడ్ బ్యాంక్ వైద్య బృందం సహకారంతో అన్ని భద్రతా ప్రమాణాలు పాటిస్తూ సురక్షితంగా రక్త సేకరణ నిర్వహించారు. ఆసుపత్రుల్లో అత్యవసర పరిస్థితుల్లో రక్తానికి ఉన్న నిరంతర అవసరాన్ని తీర్చడం, స్వచ్ఛంద రక్తదానంపై అవగాహన పెంచడం ఈ కార్యక్రమం ముఖ్య ఉద్దేశ్యం. "ఒక రక్తదాత మూడు ప్రాణాలను కాపాడగలడు" అనే శక్తివంతమైన సందేశాన్ని నిర్వాహకులు పునరుద్ఘాటిస్తూ మరింత మంది ఈ సేవా కార్యక్రమంలో భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా దిశా లా ఫర్మ్ వ్యవస్థాపకుడు నాగేశ్వర్ రావు పూజారి, రక్తదానం చేసిన ప్రతి దాతకు, సేవకులకు కృతజ్ఞతలు తెలిపారు. న్యాయ సేవలతో పాటు సమాజానికి సేవ చేయడం తమ బాధ్యతగా భావిస్తున్నామని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమం సమిష్టి కృషి మరియు సామాజిక చైతన్యానికి ప్రతీకగా నిలిచింది. భవిష్యత్తులో కూడా ఇలాంటి సేవా కార్యక్రమాలను కొనసాగిస్తూ ఆరోగ్య అవగాహన మరియు మానవతా విలువలను ప్రోత్సహించేందుకు దిశా లా ఫర్మ్ కట్టుబడి ఉందని తెలిపారు.

**రక్తదాన కార్యక్రమ ముఖ్యాంశాలు:**

- న్యాయవాదులు, నిపుణులు మరియు ప్రజల నుండి మంచి స్పందన
- వైద్య నిపుణుల పర్యవేక్షణలో సురక్షిత రక్తదాన ప్రక్రియ
- సీనియర్ రెసిడెంట్ డా. పుష్పజ & NIMS బ్లడ్ బ్యాంక్ బృందం వైద్య సహాయం
- సేకరించిన రక్తాన్ని NIMS ఆసుపత్రికి అందజేత
- స్వచ్ఛంద రక్తదానంపై అవగాహన పెంపు
- అత్యవసర అవసరాల కోసం రక్త గ్రూప్ వివరాలు నమోదు చేసుకోవాలనే ప్రోత్సాహం

# ప్రైవేట్ కంటే అద్భుత సేవలు

**తెలంగాణ బ్యూరో, దీక్షప్రభ:** సనత్ నగర్ టిమ్స్ హాస్పిటల్‌ను జూన్ 2న ప్రారంభిస్తామని వైద్య, ఆరోగ్య శాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ తెలిపారు. వెయ్యి పడకలతో అత్యంత ఆధునికంగా నిర్మించే ఈ ఆసుపత్రిలో ప్రత్యేకంగా 50 పడకలను విదేశీయులకు కేటాయించినట్లు ఆయన వెల్లడించారు. కొత్తపేట, అల్వాల్ టిమ్స్ హాస్పిటల్స్ లోనూ ఇలాగే విదేశీయుల కోసం 50 చొప్పున బెడ్స్ కేటాయిస్తామన్నారు. మెడికల్ టూరిజం ద్వారా ప్రభుత్వ వైద్యరంగానికి మరింత ఊతం కల్పించేందుకు ఈ చర్య దోహం చేస్తుందన్నారు. ఆదివారం మినిస్టర్ క్వార్టర్స్ లో ఆయన మీడియాతో మాట్లాడారు. ప్రస్తుతం హైదరాబాద్ కు వైద్య సేవల కోసం ఆఫ్రికన్, మిడిల్ ఈస్ట్ కంట్రీస్ నుంచి అనేక మంది రోగులు వస్తున్నారని... అయితే ప్రభుత్వ రంగంలోనూ వారికి వైద్య సేవలు అందించి ఆసుపత్రులను బలోపేతం చేసేందుకు ప్రయత్నిస్తామన్నారు. ప్రైవేటు హాస్పిటల్స్ తో పోలిస్తే ఎంతో నిపుణులైన వైద్యులు ప్రభుత్వ హాస్పిటల్స్ లో ఉన్నారని... ఎంతో క్రిటికల్ సర్జరీలు చేయడంలో వారు సిద్ధహస్తులన్నారు. అందుకే ప్రైవేటు కంటే అద్భుత సేవలు అందిస్తూ విదేశీయులను సైతం ప్రభుత్వ హాస్పిటల్స్ కు ట్రీట్ మెంట్ కోసం వచ్చేలా చేస్తామని మంత్రి ధీమా వ్యక్తం చేశారు. మెడికల్ టూరిజం ద్వారా ప్రభుత్వం ఆదాయం ఆర్జించేందుకు ఎలాంటి చర్యలు తీసుకునాలనే అంశంపై ఓ కార్యాచరణ సిద్ధం చేస్తున్నామని తెలిపారు. మరోవైపు టిమ్స్ హాస్పిటల్స్ లో అత్యాధునిక వైద్యం అందించేందుకు ప్రభుత్వం సిద్ధమవుతోందని అన్నారు. మెరుగైన వైద్య సేవలందించేందుకు గాను సాధారణ వైద్య ఛార్జీలు వసూలు చేసే ఆలోచన చేస్తున్నామని తెలిపారు. టిమ్స్ హాస్పిటల్స్ లోనూ ఆరోగ్యశ్రీ సేవలు అందుబాటులో ఉంటాయన్నారు. రాష్ట్రంలో ప్రభుత్వ హాస్పిటల్స్ తరపున ఇంతవరకు ఒక్క అంతర్జాతీయ కాన్ఫరెన్స్ కూడా నిర్వహించలేదని... ఇకపై ఏటా నిర్వహించేందుకు ప్రయత్నిస్తామన్నారు. ఉమ్మడి జిల్లా కేంద్రాల్లో రెఫరల్ ఆసుపత్రులు ఏర్పాటు చేస్తామని తెలిపారు. ప్రతి ఉమ్మడి జిల్లా కేంద్రం పరిధిలోని ఏ హాస్పిటల్ నుంచైనా హైదరాబాద్ కు రోగులను పంపించకుండా... కచ్చితంగా సదరు రెఫరల్ ఆసుపత్రికే రెఫర్ చేసేలా అన్ని చర్యలు తీసుకుంటామన్నారు. ఉస్మానియా, గాంధీ తరహాలో ఉమ్మడి జిల్లా కేంద్రాల్లోని రెఫరల్ ఆసుపత్రిలోనూ అన్ని రకాల సూపర్ స్పెషాలిటీ వైద్య సేవలను అందుబాటులో ఉంచుతామన్నారు. త్వరలో ముఖ్యమైన ఆసుపత్రులకు గ్రూప్1 అధికారులను నియమిస్తామన్నారు. ఫలితంగా వైద్యసేవలు మరింత మెరుగవుతాయని తెలిపారు.

# ఆ 5 గ్రామాలను టీజీలో కలపండి

**ఖమ్మం, దీక్షప్రభ:** ఖమ్మం జిల్లా భద్రాచలం మండలానికి ఆనుకుని ఉన్న 5 గ్రామాలను తెలంగాణలో కలిపే అంశం మరోసారి చర్చనీయాశంగా మారింది. ఈ అంశంపై తాజాగా ఆదివారం కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్ షాకు మంత్రి తుమ్మల నాగేశ్వరరావు లేఖ రాశారు. భద్రాచలం పక్కనున్న 5 గ్రామాలను తెలంగాణలో కలపాలని అందులో కోరారు. పాలనా సౌలభ్యం కోసం వీటిని భద్రాచలంలో కలపాలని ఇలా చేయడం ద్వారా గిరిజనుల సమస్యలు..తొలగుతాయని పేర్కొన్నారు. ఈ పార్లమెంటు సమావేశాల్లోనే విలీనం బిల్లు పెట్టేలా చూడాలని కోరారు. కాగా గత గువారం ఏపీ రాజధాని అమరావతి చట్టబద్ధత బిల్లుపైన రాజ్యసభలో జరిగిన చర్చ సందర్భంగా భద్రాచలం ఐదు గ్రామాలు తెలంగాణకే ఇవ్వాలని టీజీ రాజ్యసభ సభ్యురాలు రేణుకా చౌదరి కేంద్రాన్ని కోరారు. ఏపీ విభజన హామీలను రాజకీయ అవసరాల కోసం వాడుకుంటున్నారని, హామీలను అమలు చేయనందుకు నష్టపరిహారం చెల్లించాలని ఆమె నిలదీశారు. తెలంగాణకు ఇచ్చిన హామీలను విస్మరించారని, రైల్వే కోచ్ ఫ్యాక్టరీ, ఎన్టీపీసీ హామీలను నెరవేర్చలేదని రేణుకా చౌదరి విమర్శించారు. తెలంగాణకు మొండి చెయ్యి చూపిస్తున్నారని, ఐదు గ్రామాలను తెలంగాణకు ఇవ్వాలని, తెలంగాణలో ఉండాలనుకునే వాళ్లను ఏపీలో కలిపారని ఆమె తెలిపారు.

# పొంగులేటి భూ దందా



**తెలంగాణ బ్యూరో, దీక్షప్రభ:** నాదర్‌గుల్‌లోని విలువైన ప్రభుత్వ భూములపై రూ. 7 వేల కోట్ల మేర భారీ కుంభకోణం జరుగుతోందంటూ మాజీ మంత్రి హరీశ్‌రావు సంచలన ఆరోపణలు చేశారు. తెలంగాణ భవన్‌లో నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ, 373 ఎకరాల ప్రభుత్వ భూములను లక్ష్యంగా చేసుకుని అధికార పార్టీ నేతలు కబ్జాలకు పాల్పడుతున్నారని విమర్శించారు. ఈ భూములు ప్రభుత్వానికి చెందినవని న్యాయస్థానాలు స్పష్టంగా చెప్పినా, అధికార బలంతో వాటిని ఆక్రమించేందుకు ప్రయత్నాలు జరుగుతున్నాయని ఆయన ఆరోపించారు. పేద రైతులను భూముల్లోకి రానివ్వకుండా గుండాలు, పోలీసులు కలిసి బెదిరింపులకు పాల్పడుతున్నారని పేర్కొన్నారు. నాదర్‌గుల్‌లోని సంబంధిత భూములను గతంలోనే ప్రభుత్వ భూములుగా ప్రకటించారని హరీశ్‌రావు తెలిపారు. అప్పటి ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖరరెడ్డి 2008లో అసెంబ్లీలో ప్రకటించి పరిశ్రమల అభివృద్ధి సంస్థకు అప్పగించిన విషయాన్ని గుర్తుచేశారు. ఈ భూములపై జరిగిన కొనుగోలు-అమ్మకాలు చెల్లవని ఉన్నత న్యాయస్థానం 2022లో ఇచ్చిన తీర్పులో స్పష్టం చేసిందని తెలిపారు. దేశ అత్యున్నత న్యాయస్థానంలో కేసు పెండింగ్‌లో ఉన్నప్పటికీ ఎలాంటి నిలుపుదల ఉత్తర్వులు లేవని చెప్పారు.

**రైతులపై ఒత్తిళ్లు**

ఈ భూముల్లో దశాబ్దాలుగా సాగు చేస్తున్న సుమారు 600 మంది రైతులను భూముల్లోకి రానివ్వడం లేదని ఆరోపించారు. మహిళా రైతులు కౌసల్య, మమత వంటి వారు 40 ఏళ్లుగా ఈ భూములపై ఆధారపడి జీవిస్తున్నారని తెలిపారు. వారిని వెళ్లగొట్టేందుకు తక్కువ మొత్తంలో డబ్బు చూపించడం, బోర్లు ధ్వంసం చేయడం, కంచెలు కూల్చడం వంటి చర్యలు జరుగుతున్నాయని పేర్కొన్నారు. గుండాల ద్వారా బెదిరింపులు చేయిస్తూ, పోలీసుల ద్వారా కేసులు నమోదు చేస్తున్నారని విమర్శించారు. ఈ భూ కుంభకోణం వెనుక రాష్ట్ర రెవెన్యూ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి కుటుంబ సభ్యుల ప్రమేయం ఉందని హరీశ్‌రావు ఆరోపించారు. సంబంధిత సంస్థల్లో మంత్రి కుటుంబ సభ్యులు భాగస్వాములుగా ఉన్నారని పేర్కొన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఈ వ్యవహారంపై ఎందుకు స్పందించడం లేదని ప్రశ్నించారు. పేదల ఇళ్లపై కఠిన చర్యలు తీసుకునే అధికారులు, భారీ భూ కబ్జాలపై ఎందుకు నిశ్శబ్దంగా ఉన్నారని విమర్శించారు.

**చెరువులు, గుట్టల ఆక్రమణ**

నాదర్‌గుల్‌లోని 373 ఎకరాల్లో 17 ఎకరాల లచ్చమ్మ కుంట, 6 ఎకరాల రక్షణ పరిధి ఉందని తెలిపారు. ఆ చెరువుకు వచ్చే నీటి మార్గాలను ధ్వంసం చేశారని ఆరోపించారు. అదేవిధంగా 80 నుంచి 100 ఎకరాల గుట్టలను కూడా తవ్వకాలు చేసి మింగేశారని పేర్కొన్నారు. నగర పరిధిలో ఇంత పెద్ద ఎత్తున తవ్వకాలు జరుగుతున్నా అధికారులు చర్యలు తీసుకోవడం లేదని విమర్శించారు. రేపు ఉదయం వరకు అధికారులు నాదర్‌గుల్ భూములపై చర్యలు తీసుకోకపోతే ప్రజా ప్రతినిధులతో కలిసి అక్కడికి వెళ్లి ఆందోళన చేపడతామని హరీశ్‌రావు హెచ్చరించారు. అక్రమ కబ్జాలను తొలగించి, బాధ్యులపై క్రిమినల్ కేసులు నమోదు చేయాలని, పేద రైతులను తిరిగి భూముల్లోకి అనుమతించాలని డిమాండ్ చేశారు.

# కేరళంలో భూభారతి అమలు చేస్తాం

(మొదటి పేజీ తరువాయి)



అసెంబ్లీ నియోజకవర్గంలో యూడీఎఫ్ అభ్యర్థి ముతర రాజ్‌కు మద్దతుగా ఆదివారం నాడు ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత ఆరు గ్యారెంటీలను పారదర్శకంగా, సమర్థవంతంగా అమలు చేస్తూ ప్రజల నమ్మకాన్ని నిలబెట్టుకుందని తెలిపారు. అదే విధంగా కేరళంలోకూడా యూడిఎఫ్ ప్రభుత్వం ఏర్పడితే ఐదు గ్యారెంటీలను పూర్తిస్థాయిలో అమలు చేస్తామని హామీ ఇచ్చారు. కేరళంలో గత పది సంవత్సరాలుగా కొనసాగుతున్న ఎల్‌డిఎఫ్ పాలన ప్రజలను నిరాశపరిచిందని విమర్శించారు. అభివృద్ధి, ఉపాధి అవకాశాలు, పెట్టుబడుల ఆకర్షణ వంటి కీలక రంగాల్లో ఎల్‌డిఎఫ్ ప్రభుత్వం పూర్తిగా విఫలమైందన్నారు. "కేరళం ప్రజలు ఈసారి స్పష్టమైన మార్పు కోరుకుంటున్నారు. పది సంవత్సరాల అసమర్థ పాలనకు ముగింపు పలికి, అభివృద్ధి, పారదర్శక పాలన కోసం యూడిఎఫ్‌కు అధికారం అప్పగించాలి" అని మంత్రి పిలుపునిచ్చారు. దేశవ్యాప్తంగా విభజన రాజకీయాలు చేస్తూ ప్రజల మధ్య విభేదాలు పెంచే బీజేపీకి కేరళంలో స్థానం లేదని ఆయన పేర్కొన్నారు. రాష్ట్రంలో ప్రజలకు నిజమైన ప్రత్యామ్నాయం యూడిఎఫ్ మాత్రమేనని స్పష్టం చేశారు. "ఇది సాధారణ ఎన్నిక కాదు.. కేరళం భవిష్యత్తును నిర్ణయించే ఎన్నిక. ప్రజలు సరైన నిర్ణయం తీసుకుని ఎల్‌డిఎఫ్ ప్రభుత్వాన్ని గద్దె దించి, యూడిఎఫ్ ప్రభుత్వాన్ని ఏర్పాటు చేస్తారు" అని మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి విశ్వాసం వ్యక్తం చేశారు. మంత్రి పొంగులేటి ప్రచారానికి ప్రతిచోట ప్రజల నుంచి మంచి స్పందన లభించింది.

## ప్రత్యేక ప్రార్థనల్లో కుటుంబ సమేతంగా ఎమ్మెల్యే

- ఈస్టర్ పర్వదినం మన జీవితాల్లో వెలుగులు
- ఎమ్మెల్యే గిత్త జయసూర్య

**నందికొట్కూర్,దీక్ష ప్రభ:** నందికొట్కూరు నియోజకవర్గం నందికొట్కూరు పట్టణంలోని మౌంట్ ఒలివ్ తెలుగు బాప్టిస్ట్ చర్చి లో ఈస్టర్ పండుగ సందర్భంగా నిర్వహించిన ప్రత్యేక ప్రార్థనల్లో నందికొట్కూరు శాసనసభ్యులు గిత్త జయసూర్య కుటుంబ సమేతంగాపాల్గొన్నారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే గిత్త జయసూర్య మాట్లాడుతూ.. ప్రేమ,క్షమ,త్యాగానికి ప్రతీక అయిన యేసుక్రీస్తు పునరుత్థానం మనకు కొత్త ఆశలను, కొత్త ఆరంభాలను అందిస్తుందని పేర్కొన్నారు.ఈ పవిత్రమైన ఈస్టర్ పర్వదినం ప్రతి ఒక్కరి జీవితంలో ఆనందం, శాంతి వెలుగులు నింపాలని ఆకాంక్షించారు.






## తన జీవితాంతం కృషి చేసిన బడుగు బలహీనవర్గాల నేత బాబు జగ్జీవన్ రామ్

- ఆ మహనీయుల అడుగుజాడల్లో ప్రతి ఒక్కరు నడచుకోవాలి
- సర్పంచ్ రామావత్ భీమి బాయి
- కాంగ్రెస్ పార్టీ కోహిర్ మండల ఎస్టీ సెల్ అధ్యక్షులు రాథోడ్ వినోద్ కుమార్

**జహీరాబాద్,దీక్ష ప్రభ:** దేశంలో సామాజిక న్యాయ సాధనకు గొప్ప కృషిచేసిన సంఘసంస్కర్త, భారత మాజీ ఉప ప్రధాని డాక్టర్.బాబు జగ్జీవన్ రామ్, 118 జయంతి పురస్కరించు కొని కోహిర్ మండలంలోని పీచేర్యాగడి పాత తాండ గ్రామ పంచాయతీ పాలకవర్గం ఆధ్వ ర్యంలో గ్రామ పంచాయతీ కార్యాలయం వద్ద వారి చిత్రపటానికి పూలమాలవేసి నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా స్థానిక సర్పంచ్ రామావత్ భీమి బాయి,కోహిర్ మండల కాంగ్రెస్ పార్టీ ఎస్టీ సెల్ అధ్యక్షులు రాథోడ్ వినోద్ కుమార్, మాట్లాడుతూ..ఒకవైపు దేశ స్వాతంత్రం కోసం పోరాడుతూనే,మరోవైపు సామాజిక సమానత్వం కోసం అణగారిన వర్గాల హక్కుల కోసం ఆలు పెరగని సమరం సాగించిన యోధుడు సమానత్వం కోసం పోరాడిన ఆదర్శనేత కులరహిత సమాజంకోసం తన జీవితాంతం కృషి చేసిన బడుగు బలహీనవర్గాల నేత మహనీయుడు బాబు జగ్జీవన్ రామ్ అని కొనియాడారు. మహనీయుల అడుగుజాడల్లో ప్రతి ఒక్కరు నడవాలని అన్నారు.ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ ఫక్కు సింగ్, రామావత్ సోమ్లా నాయక్, కేతావత్ కిషన్,రామావత్ వకీల్,రామావత్ పరశురామ్,బానోత్ రాములు,రామావత్ లక్ష్మణ్,రవి,ప్రకాష్, తదితరులు పాల్గొన్నారు.

## రూరల్ సీఐ.టి.సుబ్రహ్మణ్యం చేతుల మీదుగా చలివేంద్రం ప్రారంభం

అంబేద్కర్ కాన్షీరాం సేవా సమితి

బీఎస్పీ నంద్యాల జిల్లా అధ్యక్షుడు గద్దల లాజర్


**నందికొట్కూర్,దీక్ష ప్రభ:** నందికొట్కూరు మండల ఆర్టీసీ బస్టాండ్ లో అంబేద్కర్ కాన్షీరాం సేవా సమితి ఆధ్వర్యం లో నందికొట్కూరు రూరల్ సి.ఐ టి.సుబ్రహ్మణ్యం చేతుల మీదుగా చలివేంద్రం ప్రారంభించారు. సీఐ సుబ్రహ్మణ్యం స్వయంగా ప్రజలకు గ్లాసులతో నీటిని అందించి దాహాన్ని తీర్చారు.అందుకు ప్రజలు సీఐ సుబ్రహ్మణ్యానికి,చలివేంద్రం ఏర్పాటు చేసిన బీఎస్పీ నంద్యాల జిల్లా అధ్యక్షుడు గద్దల లాజర్ కు మనస్ఫూర్తిగా కృతజ్ఞతలు తెలియజేశారు. సీఐ మాట్లాడుతూ.. ప్రజలకు సేవ చేయడానికి ఎవరు ముందు కొచ్చిన మా సహాయ సహకారాలు ఎల్లప్పుడూ ఉంటాయని సమాజంలో ప్రజాసేవకు పోలీస్ వ్యవస్థ ఎల్లప్పుడు ముందు కొస్తామని అన్నారు. ప్రజల దాహార్తి తీర్చేందుకే వేసవికాలం లో ఈ చలివేంద్రాలు ఎంతో ఉపయోగపడతాయన్నారు. ఆర్టీసీ బస్టాండులో ప్రయాణికులకు మరియు నిత్యం రద్దీగా ఉండే ప్రయాణికులు టూ వీలర్లు,తదితర మండలాలకు చెందినటువంటి ప్రయాణికుల సౌకర్యార్థం మండువేసవిలో నీటి ఎద్దడి సమస్య తలెత్తకుండా అంబేద్కర్ కాన్షిరాం సేవా సమితి ఆధ్వర్యంలో చలివేంద్రాన్ని ఏర్పాటు చేయడం ఎంతో సంతోషించదగ్గ విషయమని అన్నారు. మండల పరిధిలోని కార్యాలయాలకు వచ్చే ప్రజలకు కార్మిక కర్షక విద్యా ఉద్యోగ వర్గాలకు ఎంతగానో ఈ చలివేంద్రం దోహదపడుతుందని అన్నారు. వేసవికాలంలో ప్రయాణికులు బస్సుల కోసం ఆటోలు కార్లు ఇతర ప్రయాణికులు వస్తూ ఉంటారు. మార్చి వెళ్లి ఏప్రిల్ రావడం అధిక ఉష్ణోగ్రత ఉగ్రరూపం దాల్చడం త్రాగునీటి సమస్యలు అధికం కావడం పట్ల చలివేంద్రాలు ఏర్పాటు చేసినందుకు ప్రజలు హర్షం వ్యక్తం చేస్తూ కృతజ్ఞతలు తెలియజేశారు.



## పుణ్యక్షేత్రాల సందర్శన

**నందికొట్కూర్,దీక్ష ప్రభ:** సామాజిక సేవకుడు గుజ్జుల గౌరీశ్వర నాయుడు తన కుటుంబ సభ్యులతో కలిసి పలు పుణ్యక్షేత్రాలను సందర్శించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ప్రాతఃకాలంలో శ్రీ లక్ష్మి మద్దిలేటి నరసింహ స్వామి దేవస్థానాన్ని దర్శించుకున్న ఆయన, అనంతరం మధ్యాహ్నం యాగంటి శ్రీ ఉమా మహేశ్వర స్వామి దేవస్థానంలో ఆధ్యాత్మిక సేవలో పాల్గొన్నారు. సాయంత్రం శ్రీ లక్ష్మి రంగనాథ స్వామిని దర్శించి,రాష్ట్ర ప్రజల శ్రేయస్సు, శాంతి సౌభాగ్యాల కోసం ప్రార్థనలు చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..ఆధ్యాత్మికత మనిషి జీవితానికి మార్గదర్శకమని, పుణ్యక్షేత్రాల సందర్శనం మనసుకు ఎంతో ప్రశాంతతను అందిస్తుందని పేర్కొన్నారు.ఈ పర్యటనలో ఆయన వెంట కుటుంబ సభ్యులు ఉన్నారు.



## అణగారిన వర్గాల అభ్యున్నతి కోసం జీవితాన్ని అంకితం చేసిన మహనీయుడు బాబు జగ్జీవన్ రావ్


- ఏబీఎన్ పాలెంలో బాబు జగ్జీవన్ రావ్ జయంతి
- ఎస్సీ సెల్ నియోజకవర్గ అధ్యక్షుడు మార్కెట్ రాజు ఆధ్వర్యంలో
- ముఖ్యఅతిథిగా టౌన్ ప్రెసిడెంట్ మన్సూర్

**నందికొట్కూర్,దీక్ష ప్రభ:** నందికొట్కూర్ పట్టణం లోని ఏబియం పాలెంలో ఎస్సి సెల్ నియోజకవర్గ అధ్యక్షుడు మార్కెట్ రాజు ఆధ్వర్యంలో ఈ దేశ తొలి దళిత ఉపప్రధాని అయినటువంటి బాబు జగ్జీవన్ రామ్ , జయంతి కార్యక్రమం ఏర్పాటు చేయడం జరిగింది.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైనటువంటి టౌన్ ప్రెసిడెంట్ మన్సూర్ ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి మన్సూర్ మాట్లాడుతూ.. బాబు జగ్జీవన్ జీవితం గురించీ,ఆయన తన జీవితంలో ఎదుర్కొన్న ఒడిదుడుకుల గురించి.అవమానాలు పొందినప్పటికీ బాబు జగ్జీవన్ రావు ఒక గొప్ప మహోన్నతమైన ఈ దేశపు ఉప ప్రధానిగా కావడానికి ఎంతగానో కష్టపడ్డారని మన్సూర్ తెలిపారు.బాబు జగ్జీవన్ రావు జీవితం అందరూ ఆదర్శప్రాయం తీసుకొని మనం కూడా రాజకీయంగా ఆర్థికంగా ఎదగాలని ఆయన కోరారు.ఈ కార్యక్రమంలో నాయకులు..పట్టణ వైస్ ప్రెసిడెంట్ విజ్జి,కేశవ,కౌన్సిలర్ కృష్ణ,యూత్ అధ్యక్షులు లడ్డూ పట్టణ అధ్యక్షులు చరణ్ తేజ,పాన్యం నాగరాజు,రవి, జగన్,బాబు రఫీ,శంకర్,మహబూబ్, సుదీర్,ఈరోజు వారు కూడా తదితరులు పాల్గొన్నారు.

## కుల రహిత సమాజం కోసం అహర్నిశలు కృషి చేసిన మహనీయుడు

- డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ జయంతి
- చిత్రపటానికి పూలమాలవేసి ఘన నివాళులు
- ఎమ్మెల్యే గిత్త జయసూర్య

**నందికొట్కూర్,దీక్ష ప్రభ:** నందికొట్కూరు నియోజకవర్గం నందికొట్కూరు పట్టణంలో ఎంపీడీవో కార్యాలయం నందు కుల రహిత సమాజం కోసం అహర్నిశలు కృషి చేసిన డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ జయంతి సందర్భంగా వారి చిత్రపటానికి పూలమాలవేసి ఘన నివాళులు అర్పించిన నందికొట్కూరు శాసన సభ్యులు గిత్త జయసూర్య,వారు మాట్లాడుతూ..సమానత్వం కోసం పోరాడిన మహానుభావుడు, స్వతంత్ర సమరయోధుడు, దేశ ప్రజల కోసం తన జీవితాన్ని అంకితం చేసిన బాబు జగ్జీవన్ రామ్ కి దేశం రుణపడి ఉంటుంది అని అన్నారు.ఈ కార్యక్రమంలో నందికొట్కూరు టిడిపి నాయకులు టిడిపి మహిళ నాయకురాలు పాల్గొనడం జరిగింది.





Printed,Published,Edited, & owned by **Rathod Vinod Kumar** Published from **SNEHITHA PUBLICATIONS** Falcon Printing press, # 1-2-201,Shop No.2,Khan Street Zaheerabad Town,Sangareddy District,Telangana State pin code :502220, Printed At Falcon Printing Press # 1-2-201,Shop No.2,Khan Street Zaheerabad Town,Sangareddy District,Telangana State pin code: 502220, Editor: **Rathod Vinod Kumar**. RNI NO. TELTEL/2023/87655,Cell : 9550021491,7893532721, Gmail: deekshaprabhatelugudaily@gmail.com